ఇండియా, ఇండోనేషియా ప్రజాపోరాటాలలో సామ్యం

రెండుదేశాలలోను స్వాతంత్ర్యోద్యమాల విప్లవాల, పరస్పర ప్రభావం

ఇండోనేషియా తన జాతీయస్వాతంత్ర్యాన్ని, సాయుధ విప్లవంద్వారా సంపాదించింది. ఇండోనేషియా రిపబ్లిక్‌ను ప్రకటించడమే ఆ సాయుధ విప్లవానికి ప్రారంభం. ఇండోనేషియా ప్రజలు అనుభవానికి భిన్నంగా భారతదేశ ప్రజలు బ్రిటిషువారినుండి డొమినియన్ స్టేటస్ సంపాదించారు. తర్వాత కొద్దికాలంలోనే, శాంతియుతంగా రిపబ్లిక్‌నుకూడా ప్రకటించారు.

ధర్మపత్నీ సామ్రాజ్యవాదులకు ఇండోనేషియా ప్రజలపట్ల ఎంతో, బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు భారతీయులపట్ల ఎక్కువ "సద్భావన" ఉన్నదని, ఇండోనేషియా ప్రజలను ఈ ఘటన నమ్మించలేదు.

* బ్రిటిష్ పలుపాలాధిపతులు తమకుతామే బిచ్చంగా భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చారనిగాని, నల్లవారిని "జాతకీక మొంచ్చే" బ్రిటిషువాళ్ళ "కర్తవ్యం" ఈ స్వాతంత్ర్య ప్రదానం వైపు మరిలించబడిందని గాని, ఇండోనేషియా ప్రజలు నమ్మడంలేదు. సామ్రాజ్యవాదులు, పలుపాధిపతులు వారేక్షేత్రంవారైనా సరే అందరూ ఒకటేనని, వారు బిచ్చంగా, తమ చొరవతప్పారాదే, తమ బుద్ధిపూర్వకంగానే పలుపరాజ్యాన్ని వదులుకోవాలని ఇండోనేషియా ప్రజలకు పూర్తి నమ్మకం.

ఆగస్టు 15

1947 ఆగస్టు 15న, పదకొండు ఏళ్ళ క్రితం, భారతదేశం డొమినియన్ స్టేటస్ సంపాదించినపుడు, బ్రిటిష్ పలుపాధిపతులు దానిని ఇవ్వకతప్పింది కాదు. భారత దేశంలో విప్లవం తలయెత్తకుండా తప్పించుకొనేందుకే వారి డొమినియన్ స్టేటస్‌ను ఇచ్చారు. విప్లవమే గనక జరిగితే భారతదేశంలో బ్రిటను తన్నుదంతా కోల్పోవలసిపోతుంది. అందుకని డొమినియన్ స్టేటస్‌లాంటి రాజకీయ స్వాతంత్ర్యాన్ని రాజీపేరంగా ఇవ్వడంతప్ప, బ్రిటిష్ తన ప్రయోజనాలలో అధికారంతో కొంత భాగాన్ని — ముఖ్యంగా ఆర్థిక రంగంలో—ఇంకా నిలబెట్టుకోగల్గుతుంది.

తమను అణచివేసే సామ్రాజ్యవాదుల శక్తి, విప్లవంద్వారానే పూర్తిగా నిర్మూలింపబడగలదని తమ అనుభవంద్వారా ఇండోనేషియా ప్రజలు గ్రహించారు. అలాగానే సామ్రాజ్యవాదులతో రాజీపడి, ఎంత పెద్ద బాటా (డెస్పెమన్) సంపాదించినప్పటికీ, సామ్రాజ్యవాద అధికార అవశేషాలను ఇంకా పుంచిస్తే అవుతుంది. అపుడు జాతీయ స్వాతంత్ర్యం అసమగ్రమూ, అస్థిరమూ అవుతుంది

డచ్ వలస అధికార అవశేషాలు తమ మాతృభూమిలో ఇంకా పెద్దవిగానే ఉన్నాయన్న విషయం ఇండోనేషియా ప్రజలకు పూర్తిగా తెలుసు. తమ స్వంత అనుభవాన్ని ఆధారం చేసుకొని, ఇండోనేషియా ప్రజలు, భారతదేశం సంపాదించిన జాతీయ స్వాతంత్ర్యం గురించి ఇలా భావిస్తున్నారు: ఇండోనేషియా స్వాతంత్ర్యం ఇంకా ఎలా సంపూర్ణమయినదికాదో, ఎలా స్థిరమైనదికాదో, అలాగే భారతదేశ జాతీయ స్వాతంత్ర్యంకూడా సంపూర్ణంగా కాదు' స్థిరమైనదీ కాదు.

కాని ఒకసారి రాజకీయ స్వాతంత్ర్యాన్ని వలస పరిపాలకులు తాము దాస్యంలో ఉంచిన ప్రజలకే తప్పనిసరిగా ఇవ్వవలసి వచ్చిన తర్వాతి, సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యం పోరాటం జరిగింపే ప్రజల బలం పెరుగుతుంది. తమ మాతృభూమిలో ఇంకా మిగిలివున్న వలస రాజ్యాధికార అవశేషాలను తుడిచిపెట్టించడానికై పోరాడే ప్రజలబలం మరింత ఎక్కువవుతుంది

రాజీ ఒడంబడికల మూలకంగా విప్లవానికి తాత్కాలిక అవకాశంకల్గినా, తమ అభీష్టాలకు అనుగుణంగా లేని, దచ్చి వలస పాలకులు విప్లవానికి ద్రోహకరమైన ఒడంబడికల ద్వారా పెత్తనపుడ్డి నటువంటి ప్రభుత్వ నిర్మాణాన్ని మార్చడానికి, తమశక్తులను కూడగట్టుకోడం ఇండోనేషియా ప్రజలకు ఎక్కువ సంబంధించలేదు. డొమినియన్ స్టేటస్‌ను పోలిన ఫెడరల్ ప్రభుత్వ నిర్మాణాన్ని, సర్వ స్వతంత్ర ఐక్య రిపబ్లిక్‌గా మార్చివేశారు.

పోరాట ఫలితం

డొమినియన్ స్టేటస్‌ను పొందిన మూడేండ్లలోపలనే భారతీయ ప్రజలు కూడా తమ దేశాన్ని 1950 జనవరి 26న సర్వస్వతంత్ర రిపబ్లిక్‌గా మార్చారు. భారత రిపబ్లిక్ ప్రకటన, బ్రిటిషు వలసపాలకుల "సద్భావన" ఫలితంగా మాత్రం కాదన్నది స్పష్టమే.

వలస ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత ప్రజలు సాగించిన దీర్ఘ, దృఢ పోరాట ఫలితంగా ఇది సంభవించింది. డొమినియన్ స్టేటస్ రూపంలో భారతప్రజలకు రాజకీయ స్వాతంత్ర్యాన్ని బ్రిటన్ ఇవ్వవలసి వచ్చినతర్వాతనే ఈ పోరాటం త్వరితగమనం పొందింది

భారతదేశం స్వతంత్ర రిపబ్లిక్ కావడానికి బ్రిటన్ అంగీకరించవలసి రావడానికి కారణం, ఆ రోజుల్లో సాయుధవిప్లవం తలయెత్తకుండా తప్పించుకొనేందుకేనని ఇండోనేషియా ప్రజలకు తెలుసు. ఎందుచేతనంటే, ఇండోనేషియా ప్రజలు విప్లవ ప్రభావం ఆసియా, ఆఫ్రికా దేశాలపైన - భారతదేశంపైన సహా-పడుతున్న విషయాన్ని ఆరోజుల్లో కొద్దిగానైనా బ్రిటన్ గుర్తించవలసి వచ్చింది

విప్లవకారులనుండి ఇండోనేషియా ప్రజల స్వాతంత్ర్య పోరాటంపట్ల వ్యతిరేక భావాలు ప్రభావమూ, ప్రాబల్యమూ కల్గివున్నాయి. వాటిని గొప్పతనాన్ని ఇండోనేషియా ప్రజలు గుర్తించి వున్నారు.

ముఖ్యంగా ఇటీవల, అమెరికా ఆధ్వర్యాన సాగుతున్న ఆగ్నేయాసియా కూటమి జోక్యానికి వ్యతిరేకంగా ఇండోనేషియా ప్రజలు సాగించే పోరాటాన్ని బలపరచుతూ భారతదేశం చూపిన ఐక్యతాభావం, ఇండోనేషియాని ప్రజలను ఉత్సాహపరచింది

ఇండోనేషియా ప్రజల పోరాటం ప్రస్తుతం ఏదశలో వుంది?

ఇండోనేషియాలో నేటి పరిస్థితి

మొదటి పార్లమెంటు ఎన్నికలు, రాజ్యాంగ నిర్మాణసభ ఎన్నికలు జరిగిన తర్వాత, ఇండోనేషియాలో దాదాపు సరిసమాన బలంగల శక్తులు మూడున్నాయని తేలింది: (1) మస్జుమీ (అభివృద్ధినిరోధక ముస్లిం పార్టీ) నాయకత్వానున్న భూస్వాములు, సామ్రాజ్యవాదులతో చెలిమి చేసే పెట్టుబడిదారులు (కాంప్రడోర్స్) మొదలైన కర్కశ శక్తులు. — పి ఎస్. (పార్టాయి సోషియలిస్ ఇండోనేషియా మితవాద సోషలిస్టు పార్టీ) (2) జాతీయ బూర్జువాలోని మధ్యేమార్గ శక్తులు - ప్రధానంగా నేషనల్ పార్టీ అధ్యక్షుడైన సుకర్ణో శక్తులు (3) అభ్యుదయ కమ్యూనిస్టు శక్తులు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం క్రింద ఉన్న కార్మికులు, రైతులు, ఇతర మధ్యతరగతి ప్రజలు.

జనరల్ ఎన్నికలలో ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ విజయం పొందిన పార్టీలలో ఒకటవుతుందని ఎవరికీ అభివృద్ధినిరోధకులుగాని దేశంలోని అభివృద్ధి నిరోధకులుగాని ఊహించలేదు.

ఈ అభ్యుదయశక్తి పెంపొందడం చూసి, అభివృద్ధి నిరోధకులు తమ పరిస్థితి అస్థిరమని భావించి భయపడసాగారు. అంతేకాక ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని దౌర్జన్యం, ప్రచారమూ విరివిగా సాగుతున్న సమయంలో, 1957 మధ్యలో ప్రారంభమైన ప్రాంతీయ శాసనసభ ఎన్నికల ఫలితాలు దీనిని రుజువుపరిచాయి ఎన్నికలు జరిగిన ప్రాంతాలలో, జావాలోను, జావాబయటకూడా, ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీకి 75 లక్షలకు పైగా వోట్లు వచ్చాయి. అలాగే అన్ని ప్రాంతాలలో ఎన్నికలు జరిగినట్లయితే, కమ్యూనిస్టుపార్టీకి 80 లక్షలకు పైగా వోట్లు వచ్చేవి. 1956 సంవత్సరాంతం జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీకి 61 లక్షల వోట్లు వచ్చాయి.

కమ్యూనిస్టుపార్టీకి వోట్లు ఇంతగా పెరగడమే కాకుండా, జావాలోని అనేక పట్టణాలలో దానికి పూర్తి మెజారిటీ లభించింది. అంతేకాక జావాలో, పార్టీ నిలబెట్టిన కమ్యూనిస్టులు, స్వతంత్రులు, జిల్లా ముఖ్యులుగా నియమింపబడ్డారు.

మొదటి పార్టీ

ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ, దేశంలో కల్లా మొదటిపార్టీగా, పెద్దపార్టీగా వచ్చిందన్న విషయం సుస్పష్టం. ఎందుచేతనంటే, తక్కిన పెద్దపార్టీలు పార్లమెంటు ఎన్నికలలో, దాదాపు 80 లక్షలవోట్లు సంపాదించినా, ప్రాంతీయ శాసనసభల ఎన్నికలలో ఇంత మెజారిటీని సంపాదించలేకపోయాయి, వెనుకబడుగుపోయాయి.

కాని, ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన అభ్యుదయ ఉద్యమం సాధించిన ప్రతివిజయంతోపాటు, కొత్తఇబ్బందులు కూడా సంభవించాయి. ప్రాంతీయ శాసనసభలకు ఫలితాలు వెలువడగానే ప్రకటించబడిన తర్వాత, జాతీయ ఐక్యసంఘటన సంబంధాలలో సందర్భరహితం ఏర్పడే సూచనలు తలయెత్తాయి. ఎన్నికల ప్రచారంలో అతిగా పోవడంవల్ల ఇది జరగలేదు. ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీకి అధికంగా వోట్లు రావడం, మధ్యేమార్గ శక్తులకు, మితవాద కర్కశశక్తులకు బలమే అవజయాలు సంభవించడం ఇందుకు కారణం. మితవాద కర్కశ శక్తులను ఓడించాలన్నా, 1945 ఆగస్టు విప్లవ కాలపు కర్కశ శక్తులను బలపరచి ఉత్సాహపరచి, తిరుగుబాటుద్వారా వారిని అణచివేయడంలో కృషిచేశాయి.

తిరుగుబాటు దారుల పట్ల, మధ్యేమార్గ శక్తులు, మాటలలోను చేతలలోను మద్దతు ఇవ్వడం ప్రారంభించారు అందుచేత తిరుగుబాటుదారులను తుడిచిపెడుతున్న కర్తవ్యాన్ని కొనసాగించే ప్రభుత్వోద్యోగులు, ప్రజా సామాన్య వారంటే తక్కువ సానుభూతిని ప్రదర్శించారు.

ఇప్పుడు కమ్యూనిస్టుపార్టీ ప్రతిష్ట పెరగడం చూసి, మధ్య తరగతుల వారు, ముఖ్యంగా మితవాద పక్షానికి చెందినవారు ఎక్కువ అసూయపడటమే గాక, భయపడటం కూడా మొదలుపెట్టారు దేశంలో అభివృద్ధి నిరోధకుల బలం విపరీతంగా తగ్గిపోయిన తర్వాత, ఇక, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన వున్న అభ్యుదయ శక్తుల దెబ్బలు తిరుమారి పడతాయేమో నన్నట్లు వారు భావించ సాగారు.

తమ బలహీనతను, భయాన్ని కప్పిపుచ్చుకోవానికి, మధ్యేమార్గ శక్తుల నాయకులు "స్వతంత్ర" వైఖరి అంటూ ఒకటి అవలంబించ సాగారు. ఏక కాలంలో అటు మితవాదులనూ, ఇటు అతివాదులనూ దెబ్బకొట్టే వైఖరిని అవలంబించారు వాస్తవానికి మితవాదుల కన్నా అతివాదులనే దెబ్బకొట్ట సాగారు. క్లుప్తంగా చెప్పాలంటే, మధ్యేమార్గ శక్తులు ఇటీవల మితవాదం వైపు మొగ్గ ఇటీవల స్థానానికి మరో నిదర్శనం కూడా వుంది. మస్జుమీ, పి ఎస్. ఐ. లాంటి మితవాద కర్కశ శక్తులు, సాగించిన తిరుగుబాటు చర్యలు దౌర్జన్య చర్యలు విఫలమయ్యాక, ప్రజల ముందు తలెత్తుకోలేకపోయారు. అందుచేత సామ్రాజ్యవాదులు అభ్యుదయ శక్తులను, వాటికి నాయకత్వం వహించుకున్న కమ్యూనిస్టుపార్టినిఓడించడానికి, కొత్తతొత్తులను సంపాదించాలని అనేక రకాల పాచికలను పూనుకొంటున్నారు అందులో మితవాదశక్తులు వారికి అనుకూలంగా ఉన్నాయి.

అభ్యుదయ శక్తులపై దెబ్బతీయడానికై మధ్యేమార్గశక్తులను కూడగట్టుకోవాలని అమెరికా సామ్రాజ్యవాదుల ప్రయత్నం ఇటీవల బయటపడింది. మంత్రివర్గం ఇటీవల పునర్నిర్మించబడినపుడు అమెరికా జోక్యం కల్గించుకోడానికి ప్రయత్నించింది. "అతివాది" అని అనుకొనేవారిని మంత్రివర్గంనుండి త్రోసివేయడం సాధ్యమేకానని అమెరికా ప్రయత్నించింది మంత్రివర్గ రాజకీయ పంథాను మార్చించాలని అమెరికా సామ్రాజ్యవాదులు తమ పాచికశక్తులు ప్రయత్నించారు. ముఖ్యంగా ప్రభుత్వాధ్యక్షుడికి, మిగిలిన తిరుగుబాటు శక్తులకూ రాజీ కుదర్చాలని ప్రయత్నించారు.

కాని మరోసారి ఇండోనేషియాలో అమెరికా జోక్యం కల్గించుకునే విధానం విఫలమయింది. మంత్రివర్గం జూన్ 25న పునర్నిర్మింపబడింది. కాని మంత్రివర్గంలోగాని, దాని కార్యక్రమంలోగాని, మంత్రివర్గ పంథాను మార్చేటటువంటి మార్పులేమీ జరగలేదు. ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదుల దృష్టిలో "అతివాది"గా ఎంచబడుతున్న ఏ ఒక్క మంత్రిని కూడా తొలగించలేదు.

ఈవాడు మిగిలిపోయిన తిరుగుబాటు శక్తులు పూర్తిగా నిర్మూలింపబడలేదు. వారిపుడు దారుల్ ఇస్లామ్ గ్యాంగుతో కలిశారు.

తిరుగుబాటుదారులను బాహాటంగానూ, రహస్యంగానూ బలపరిచే అమెరికా సామ్రాజ్యవాదుల వ్యవహారం పూర్తిగా ఆగిపోయిన లక్షణాలేమీ లేవు. ఇలా ఇండోనేషియాలో తమ చెప్పుచేతల్లో వున్న భాగాన్ని అంటే పశ్చిమ ఇరియన్‌ను, డచ్ సామ్రాజ్యవాదులు ప్రమాదంగా తిరిగి బలపరుస్తున్నట్లు ఇటీవల తెలుస్తూంది.

దేశంలోని అభివృద్ధి నిరోధకులు, సామ్రాజ్యవాదుల మద్దతుతో 1959లో జరగవలసిన రెండవ పార్లమెంటు ఎన్నికలను వాయిదా వేయించాలని అనేకవిధాలా ప్రయత్నించుతున్నారు. ఎందుచేతనంటే, ఈ ఎన్నికల మూలంగా అభ్యుదయ శక్తులు మరింత దృఢపరచబడవని వారి భయం.

ఇపి ఇపుడు ఎదుర్కొంటున్న కష్టతరమైన కర్తవ్యాలు వీటిని కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన వున్న అభ్యుదయ శక్తులు అధిగమించవలసి వుంటుంది. తమ నాయకత్వంలో ఐకమత్యాన్ని కాపాడుకొంటూ పోతే - ఐక్య సంఘటన విధానాన్ని నిరంతరం, ఓపికతో, సర్దిగా అమలు పరిచితే . మధ్యేమార్గ శక్తులను ఐక్యపరచుతూ, అభ్యుదయ శక్తులను అభివృద్ధిపరచుతూ, మితవాద కర్కశశక్తులను మరింతమేర దేస్తూ పోతే, ఇండోనేషియాలో పరిస్థితి ఇంకా అనుకూలంగా మారవచ్చు.

భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన భారతీయ ప్రజలు ఇచ్చే అండదండలతో, ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ, ఇండోనేషియా ప్రజలూ దేశీయ అభివృద్ధి నిరోధకుల దెబ్బలను అతిక్రమించగలవని, అమెరికా నాయకత్వాన ఆగ్నేయాసియా కూటమి దేశాలు సాగించే సాయుధ జోక్యాన్ని అతిక్రమించ గలవని ఇంతకు పూర్వంకన్నా ఎక్కువగా విశ్వసించు తున్నారు. భారతదేశ కమ్యూనిస్టుపార్టీ ప్రత్యేకాంగ్రాలూ, కేంద్రకమిటీ చేసిన తీర్మానాలు ఇండోనేషియా ప్రజల పోరాటానికి పెద్ద ప్రోత్సాహం అందుకు ఇండోనేషియా ప్రజలు, తమ కృతజ్ఞత తెలియజేస్తున్నారు.

ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ ఎదుర్కొంటున్న జాతీయ కర్తవ్యాలలాంటివే దాదాపు మొత్తంమీద భారత కమ్యూనిస్టుపార్టీ కూడా పూర్తిచేయవలసి వుంది. భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన భారతీయ ప్రజలు తమ విప్లవంలో మరిన్ని విజయాలు సాధించుతారని ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ ఆశించుతోంది. భారత కమ్యూనిస్టుపార్టీ నిబంధనావళి సీరికలో చెప్పినట్లు,

"భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించేందుకూ, సంరక్షణకూ గానూ దేశంలోని ప్రజాతంత్ర శక్తులన్నిటినీ, దేశభక్తులందరినీ ఐక్యపరచి నడపడానికి కృషి చేస్తుంది. అందుకు పెట్టుబడి దారుల గుత్తాధికారాన్ని తొలగించడానికి, పెట్టుబడి పిడికిలిని నడలించడానికి ప్రయత్నించుతుంది జాతీయ ఆర్థిక విధానాన్ని బలపరచుతుంది ప్రజాతంత్రాన్ని సర్వతోముఖంగా విస్తరింపచేయటానికీ, భూస్వామ్య అవశేషాలను నిర్మూలించడానికీ, ఆర్థిక, సాంస్కృతిక, సాంఘిక రంగాలలో విశేష పరిణామం ఫలితంగా ఏర్పడిన దుష్టవారసత్వాన్ని నిర్మూలించడానికీ కృషిచేస్తుంది."

భారత ప్రజలు, భారత కమ్యూనిస్టుపార్టీ విజయాలు, ఇండోనేషియా ప్రజలు, ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ విజయాలుకూడా ఇండియా, ఇండోనేషియా ప్రజల మధ్య ఐక్యత నిర్మాణానికి అనుగుణం.

—(సంక్షిప్తం)

బి. ఆర్. ఫిలింస్‌వారి 'సాధన' హిందీ చిత్రంలో సునీల్‌దత్, వైజయంతిమాల

యం. హెచ్. లుక్మన్

[ఇండోనేషియా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ సహాయ కార్యదర్శి]

రాడికల్ ఎన్నికల్లో కమ్యూనిస్టుల విజయం

అజ్ఞాత ప్రముఖుడు

— శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

స్కెచ్

క్తిని సంపాదించుకోవటానికి అనేక మార్గాలున్నాయి. కొందరు 150 ఏళ్ళు బతుకుతారు, మరికొందరు 100 సార్లు తూగుతారు. బక్కిక్కప్పుడు ఇలాటి కారణాలకు వ్యతిరేకమైన కారణాలవల్ల కూడా కీర్తి వస్తుంది. పుట్టుకతోనే చనిపోయిన వారికి కీర్తి రాకపోవచ్చుగాని, పూర్తిగా పెరిగినాక కూడా 83 సార్లు కంటె ఎక్కువ తూగవందుకు కీర్తి సంపాదించుకున్నవారున్నారు. కొన్ని సమయాలలో వ్యతిరేకమైన పనులు చెయ్యటంతోనే కీర్తి వుంటుంది. ఎలాగంటే, చేతుల సహాయంతో నూదిలో దారం ఎక్కించే వారిని గురించి ఎవరూ చెప్పుకోరు. కాని కాలివేళ్ళతో ఆపని చెయ్యగలవాళ్ళను ఎడిషన్‌లలో టిక్కెట్టు పెట్టి చూపిస్తారు.

నేనూ మనిషిని ఎగుడుదిగుడు అతను గొప్పదనం పొంతం తిని మరీ తేలేవాడు. అయితే అతనికి ఇందుకల్ల ఆశే కీర్తి లభించలేదు. అతన ఒకప్పుడు కోడి రామమూర్తిగారితో కుస్తీపట్టి ఓడిపోయాట్ట; దానితో అతనికి కల్లుతాలిన కీర్తి వచ్చేసింది ఈ సంగతి అతని నోట విన్నప్పుడు కూడా అతని కీర్తిని శంకించబుద్ధి కాలేదు. తనను కోడి రామమూర్తి ఓడించినందుకు అతను పొందిన సంతోషం నిమ్మళ్ళపడినది. ఓడిపోవటంలో కూడా కీర్తి ఉన్నదని ఆ మనిషి ఎరుగును!

ఇది ఏమాడో కాక అనుభవమైన కారణంచేత, ఇటీవల అమెరికావారు తాము చంద్రమండలానికి రాకెట్ పంపలేకపోయినందుకు గర్వపడితే, అదిచూసి నేను ఆశ్చర్యపడలేదు రెండున్నరలక్షల మైళ్ళ ప్రయాణం మీద ఐదుఅంగుళాల ఆ రాకెట్ ఎగిరేటు శిఖరాన్ని ఆకాశంనుంచి చూస్తూనే పేలి ఊడుకుంది. ఆ కారణంగా అయిదారురోజుల ప్రయాణం 17 సెకండ్లలో చప్పున ముగిసి పోతున్నది.

పేలటం రాకెట్ ధర్మమని అందరూ ఒప్పుకుంటారు - మారణాస్త్రాల ధర్మం మనుష్యజాతిని తుడిచిపెట్టటం అయినట్లే అయితే ఈ చంద్రమండలగామి తొందరపడి పేలేసింది. అసలు అమెరికన్ సంస్కృతిలోనే తొందరపాటు కనిపిస్తుంది. తెలివి అక్షాంశ రేఖలు అటూ ఇటూ పాకేటప్పుడు అమెరికన్ సైన్యాలు వెనక ఎంతో తొందరపాటు ప్రదర్శించాయానవం ఎరుగుదుము. దరిమిలా అమెరికన్ సైన్యాలు ఇంకా అనేక అక్షాంశ రేఖలమీద తొందరపాటు ప్రదర్శించాయనుకోండి.

తొందరపాటూ జేయటం ఒకటి కాదు. ఎక్స్ డల్లెస్ వక్రాలు ఈ ఎంగతి గమనించినట్టయితే ప్రపంచానికి యుద్ధభీతి తగ్గిపోయి అవకాశం ఉంది.

"చంద్రుణ్ణి అందుకొనడానికి ప్రయత్నించి మొట్టమొదటగా విఫలయింది ఎవరు!" అని అన్నకోవటంలోకూడా అమెరికనులు తమకు సహజమైన తొందరపాటు ప్రదర్శించారు. చంద్రుణ్ణి అందుకొనే విఫల ప్రయత్నంగురించి అమెరికా ఆలోచించకపూర్వమే యింకా అనేకమంది అలాటి విఫల ప్రయత్నాలు చేశారని నా అనుమానం.

"సోవియట్ శాస్త్రవేత్తలు చంద్రుణ్ణి అందుకోటానికి చేసిన ప్రయత్నం ఫలితంగానే వాళ్ళకు ఇంటర్ కాంటినెంటల్ బాలిస్టిక్ మిసైల్ పంపిణీ లభ్యమయింది. వాళ్ళు తమ వైఫల్యాలను పెట్టుబడిగా ఉపయోగించుకొంటున్నారు" అని ఒక విద్యార్థి నాతో చెప్పినట్టు శాస్త్రవేత్తలు తమ అవసరాలు ఆధారంగా నూతన విజయాలను సాధించటం పరిపాటే. అందులోనూ రహస్యంగా పెట్టుబడిదారీవి నిర్మూలించాలనుకునే వాళ్లు అడ్డమైనవాటిని పెట్టుబడిగా ఉపయోగపడుతున్నారో పెట్టుబడిదారీకి శాస్త్రాని అవసరమే అమెరికాలో శాస్త్రజ్ఞులకు అలాటి దుస్థితి ఏమీ లేదు; వారు తమ అభిప్రాయాలను సముద్రములో జేసి పడవైనా, కాకలవైనా, వాటిలో వున్న మనుషులవైనా పేదజల్లి డాలర్లనే మాత్రమే పెట్టుబడిగా వినియోగపరుస్తారు! అది మనకు అవసరం.

అసలు ముఖ్య విషయమేమరిచేశా చంద్రమండలానికి ఏ మాడో రాకెట్ వేసిన మనిషిని నే నెరుగనుగదు. అతని రాకెట్ చంద్రమండలానికి చేరలేదని నేను నమ్ముతున్నాను. కాని అది రుజువు చెయ్యలేను. అన్నా అడిగితే, "నారాకెట్ చంద్రమండలం చేరింది! ఎవరన్నా అక్కడికి వెళ్ళి చూస్తే అది తప్పక కనిపిస్తుంది!" అంటున్నాడు.

అతనిపేరు "లింగోజీ" అనుకుందాం. (అతని అసలు పేరు బయట పెట్టడానికి వీల్లేదు ఏమంటే అతను లైసెన్సు లేకుండా మందు కుండు సామగ్రి తయారు చేస్తున్నాడు) లైసెన్సుపద్ధతి అతనిలో లేనప్పుడు అతను దీపావళి నాడుకి తయారు చేసేవాడు, పెళ్ళిళ్ళకు అవ్వాయి చువ్వాలు (రాకెట్లు) చేసేవాడు. అతని అవ్వాయి చువ్వాలు చాలా పేరంతో చాలా ఎత్తు వెళ్లేవి. గాలి పూట అవ్వాయిచువ్వాయి వాయువేగంతో ఆకాశంలోకి ఎగిరిపోతుండటం చూసినవాళ్ళు, "అది లింగోజీ నమిక!" అనేవాళ్ళు. అతని అవ్వాయి చువ్వాలు చూసి ముచ్చటపడే నేను అతని పరిచయం పెంచుకున్నాను.

లింగోజీ నిగూఢంగా పనిచేసేవాడు. అతనికి సహాయకులు లేనట్లూ లేదు. తన రహస్యాలు ఇతరులకు తెలిసిపోతాయని అతనిభయం. అతనికి కావలసిన సహాయకులు అతనికి పిల్లలే చేసేవాళ్లు. తాను చేసుకునే సామాను తయారు చేసేటప్పుడు వాళ్ళను కూడా దగ్గిర ఉండనిచ్చేవాడు కాదు. పిల్లలు ఎవరన్నా అతని తిమ్మడు సహాయపడుతూ ఉండేవాడట. వాడు తన రహస్యాలు కొన్ని తెలుసుకున్నాడని అనుమానపడ్డట్టే లింగోజీ వాణ్ణి ఇంటి నుంచి వెళ్ళగొట్టాడు. వాడు కొంతకాలం ఎండకీపుడి చిరకట్టు పట్టి ఎత్తులో పాగాడు.

ఈ విషయం నాకు లింగోజీయే చెప్పాడు.

"నా రహస్యాలు వాడు తెలుసుకునుంటే ఈ పాటికి నాలుగు డబ్బులు సంపాదించుకోగలిగేవాడే! నిరపరాధిని ఎందుకు మట్టెయిత్తుకు బతికనిస్తున్నావు" అని అన్నాను.

"నువ్వన్నది నిజమే పంతులూ. కాని ఇప్పుడు వాణ్ణి శత్రువుగా చేసుకున్నాక! వాడికోసం నా రహస్యాలు తప్పక పనికిరాకుండా పోవటమన్నా అయినా రంగుకట్టి బయటికి పెట్టిన పెళ్ళాం రంగులాడే అవుతుంది! తప్పు చేసినవాడికీ, తప్పు చేశానని అనుకున్నవాడికీ పెద్ద తేడాలేదు పంతులూ!" అన్నాడు లింగోజీ.

లింగోజీ ధర్మాన నాకొక నమ్మకం సత్యం బోధపడింది.

మొదట లింగోజీ ఏమో పల్లెటూళ్ళ ఉండేవాడు. ఒక ఏడు వేసవి ఆరంభంలో పెద్దలోళ్ళకని తయారు చేస్తూ ఊరంతా వరకులాడు ప్రీతిచేసేశాడు. ఊళ్లోవాళ్ళు అతనిని లింగోజీని అమంతట్లోనే కూల్చి బూడిద చేసివుంచేవారు; కాని లింగోజీ ఆపదగ్రహించి ఆ పాడుపుడిలో ఊరుదాటి పారిపోయి మాయమై స్థిరపడ్డాడు.

లింగోజీ శాస్త్రజ్ఞుడనికి ప్రతీతి కయాడు చేయుపన్నుకు "పరిశోధనలు" పాగిస్తూ ఉండేవాడు. అతను నిజమైన శాస్త్రవేత్త. ఈ పరిశోధన

(పూర్తి)

కాపు కీకొని బాలుని మరణం

[illegible], ఆగస్టు 29

నిన్న ఒక కారు [illegible] శ్రీ కోనూరు బాల్యస్వామి కుమారుడు శ్రీనివాసులు అనే పసిపిల్లవాడు మరణించినాడు.

ప్రమాద స్థలమునుండి కారును పోలీసు అధికారులుగాని ప్రేక్షకులుగాని పరిశీలన చేసుకుంటే కారు [illegible] కారిని తప్పించి [illegible] ఉపయోగపడ [illegible] ఉపయోగపడుతుంది.

స్థానిక పోలీసు శాఖవారు కారు యజమానులకు లోబడి దీనిని మూసివేయడానికి ప్రయత్నిస్తున్నారు



మెట్రికు పద్ధతి ఇప్పుడే ఎందుకు అమలు పరచాలి?

రాష్ట్రపభుత్వాలను సెంటిగ్రేడు డిగ్రీలలోను, వర్షపాతాన్ని మిల్లీమీటర్లలోను ప్రకటించడం 1957 జనవరినుంచీ పరిపాటి అయింది. 1957 ఏప్రిల్‌లో దశాంశశాస్త్రమేళ పద్ధతి అమల్లోకివచ్చింది. ఈ కొత్త పద్ధతికింద రూపాయి లోగడవలె 16 అణాలు, 64 కాసులు, 192పైసలు కిందగాక 100 నయాపైసల కింద విభాగించబడింది. 1958 అక్టోబరు నుంచీ కొలతలు, తూనికలకు కూడా దశాంశ పద్ధతిపై రూపొందించబడిన మెట్రిక్ పద్ధతి అమలులోకిరానున్నది. ఈ మార్పులన్నీ కొద్ది సంవత్సరాల కాలంలో అనగా 1966 నాటికి కొలతలు, తూనికల విషయంలో తీసుకరావలిసిన సమగ్రసంస్కరణలో విభాగాలు.

ఆర్థిక పునర్నిర్మాణ కృషి కొనసాగుతూ, అనేక ప్రాజెక్టులకు ధనం అత్యవసరంగా వున్న యీ సమయంలో యీ మార్పు లెందుకని అనేకమంది ఆశ్చర్యపోతున్నారు. మరికొందరు యీ సంస్కరణ అవసరమే నని అంగీకరిస్తూ, విదేశీయమైన మెట్రిక్ పద్ధతిని అమలు పరిచేకంటె, మన భారతీయ పద్ధతినే క్రమబద్ధం చేయకూడదా? అని అంటున్నారు. అలా మెట్రిక్ పద్ధతిని వున్నట్టుండి ఒక్కరోజున ప్రవేశపెడతారనీ, అందువల్ల అనేక యిబ్బందులకులోను కావలసి వస్తుందనీ ప్రజలలో అనేకమంది భయపడుతున్నారు.

క్రమబద్ధం చేయవలసిన అవసరం

భారతదేశంలో 100 భిన్నరకాల శేర్లు, మణుగులు, అనేకరకాల కొలత పాత్రలు వాడుకలో వున్న సంగతి అందరికీ తెల్సినదే. కొలత పాత్రలు, తూనికరాళ్ల విషయంలో యీ రకం వ్యత్యాసాలు మనదేశంలో అనేక శతాబ్దాలుగా వుంటున్నాయి. అన్నిటికంటె పెద్ద చిక్కు ఏమిటంటే తూనికరాళ్లు, కొలతపాత్రలు, కొలబద్దలకు ఒక సమగ్రమైన పద్ధతి లేకపోవడం. అనేకరకాలకొలతపాత్రలు, తూనికరాళ్ళవల్ల అనేక యిబ్బందులు వస్తున్నాయి. అని మోసం, దగా, తదితర దుర్వ్యవహారాలకు దారితీస్తున్నాయి

వస్తువులను ఏ యూనిట్లలో అమ్మకాలో వాటి సంగతి మనకు పూర్తిగా తెలియకపోతే, వర్తకవ్యాపార రంగంలోనేమి, దైనందిన కార్యకలాపాలలోనేమి చిక్కులు తప్పవు. ఇంతేగాక ఒకేవస్తువు పౌనులలోను, శేర్లలోను, మద్రాసు శేర్లలోను, స్థానికంగా వాడుకలోవున్న శేర్లలోను అమ్మడంకన్నా ఈ వ్యత్యాసాలు యింతటితో ఆగలేదు. ఒకే వస్తువు ఒక చోట తూనిక పద్ధతిలోను, మరొకచోట కొలత పద్ధతిలోను విక్రయించబడుతూ వుంటుంది. ఇవికూడా ఇన్నిచోట్ల ఒకే ప్రమాణంలో వుండవు.

కొలతలు, తూనికలకు సంబంధించినంతవరకూ వ్యత్యాసాలు పనికిరావు. విద్య, వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్ర రంగాలలోను, పరిశ్రమలలోను, క్రయ విక్రయ లావాదేవీలలోను అడుగడుక్కీ కొలతలు, తూనికలతో పని వుంటుంది. కేవలం కంతకూ ఒకే గా శెము ల పద్ధతి వున్నట్లు కొలతలు, తూనికలకుకూడా ఒకే ఒక క్రమబద్ధమైన పద్ధతివుంటే ఈ కలభా ఆగిపోతుంది.

ఏది సక్రమపద్ధతి?

ఈ అవసరాన్ని గుర్తిస్తే, ఉచితమైన పద్ధతిని నిర్ణయించుకోవచ్చును. అట్టి పద్ధతి యీ కింది లక్షణాలను కలిగి వుండాలి. అది సులభంగాను, తేలికగా అర్థమయేదిగాను, అమలు పరిచేదిగాను వుండాలి. ఒకే యూనిట్టును ఆధారంగా తీసుకొని ఈ మానం లోయూనిట్లను నిర్ణయించాలి. అప్పుడే పరస్పర సంబంధం గల సక్రమ పద్ధతి రూపొందుతుంది. కనిష్ట, కనిష్టప్రమాణాలు కొలతలకు, తూనికలకు, కొలత పాత్రలకు ఒకే రీతిలో, సులభక్రమంలో వుండాలి. జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో సులభంగా వుపయోగపడేట్లుగా వుండాలి. ఒక్క మక్కలో చెప్పాలంటే ఈ పద్ధతి శాస్త్రబద్ధంగాను, క్రమరూపంలోనువుండి అంతర్జాతీయంగా అవగాహన చేసుకొనేట్లుగావుండాలి.

భారతీయుల పద్ధతుల పరిశీలన

ఒక సమగ్రమైనపద్ధతిని ఎంచుకోదల్చినప్పుడు, ముందుగా దేశీయ పద్ధతులను పరిశీలించాలి. ఆదర్శప్రాయమైనదని చెప్పుకోదగ్గ ఏ ఒక పద్ధతీ కూడ మన దేశంలోలేదు. తూనికలకు చట్టరీత్యా వున్న శేర్లు, పౌనుల మానాన్ని మనం వాడుతున్నాము. దేశీయమైన ఈ శేరుకు 80 తులాలు, తులానికి 180 గ్రెయినులు, 40 శేర్లు ఒక మణుగు. ఈ శేరు మళ్ళీ అనేక వరుస సమభాగాలుగా చటాకు, లేక శేరులో 1/16 వంతు, లేక రతులాల వరకూ విభజించబడింది. ఆ తర్వాత 2½ తులాలు, 1¼ తులాలవరకూ వెళ్లింది. న్యాయశాస్త్ర రీత్యా చేసిన నిర్ణయం ప్రకారం గజానికి మూడుఅడుగులు, 36 అంగుళాలు, ఫర్లాంగుకు 220 గజాలు, మైలుకు 8 ఫర్లాంగులు.

మారకపు జంత్రీ, మెట్రిక్ పద్ధతి

1 కిలోగ్రాము	= 1 శేరు 1 చటాకు
1 మెట్రికుటన్ను	= 27 మణుగులు
1 మీటరు	= 1 గజము, 3 అంగుళాలు
1 కిలో మీటరు	= 5 ఫర్లాంగులు
1 హెక్టారు	= 2½ ఎకరాలు
1 లిటర్	= .22 గ్యాలను

చట్టబద్ధమైన కొలత పాత్రలేవు కన్పించినా అవి రెండూ భిన్నమైనవి. అడుగు - పౌండు పద్ధతి సులభమైనదిగాదు. తేలికగా అర్థం కాగు చక్కింపుకు వీలుగాలేదు. అడుగు - పౌండుకు పరస్పర సంబంధం లేదనున, ఈ యూనిట్లు క్రమం తప్పనలోలేనందున అది మనకు వుపయోగించదగు.

మెట్రికు పద్ధతి

మెట్రికు పద్ధతిని పరిశీలిద్దాం దీని ప్రాథమిక యూనిట్టు మీటరు. దీనినుంచే యీ పద్ధతికి మెట్రికు పద్ధతి అన్న పేరు వచ్చింది.

ఒక కిలోగ్రామునీరు ఆక్రమించిన ఘన పరిమాణము ఒక లిటర్. కిలోగ్రాము ఒక ఘన డెసిమీటరు నీటి యొక్క బరువు లిటర్, ఘన డెసిమీటరు దాదాపుగా ఒకటే క్రతి యూనిట్టు దానికింది యూనిటుకంటె పదిరెట్లు ఎక్కువ. ప్రతి దశాంశానికి ముందు ఆ యూనిట్టు పరిమాణాన్ని తెలిపే మాటవుంటుంది. ప్రాథమిక యూనిట్లయిన మీటరు, గ్రాము, లింకు ముందు ఆయా రకాల పరిమాణాలను తెలిపే మాటలుంటాయి. అవి యివి: కిలో (1,000), హెక్టో (100), డెకా (10), డెసి (1/10), సెంటి (1/100), మిల్లి (1/1000). మన అవసరాలన్నింటినీ తీర్చగలది మెట్రికు పద్ధతి ఒక్కటే.

ఇప్పుడు మార్పెందుకు?

భారత దేశానికంతకూ ఒకే పద్ధతిని అమలుజరపాలంటే మెట్రికు పద్ధతి ఒక్కటే శరణ్యం. ఈ విషయాన్ని అంగీకరిస్తే దానిని ఎప్పుడు అమలుజరపాలన్న విషయాన్ని చర్చించవచ్చు. ఇన్ని సంవత్సరాలు అనగలిగినప్పుడు యిప్పుడింతకొందర ఎందుకు? మన దేశంలోని ప్రస్తుత పరిస్థితులే ఆ ప్రశ్నకు సమాధానం చెపుతాయి.

భారతదేశం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ద్వారా పారిశ్రామిక విప్లవాన్ని సాగిస్తున్నది. కొలతలు, తూనికల పద్ధతికి పరిశ్రమల సాంకేతిక పురోభివృద్ధికి సన్నిహిత సంబంధమున్నది. పారిశ్రామిక పురోభివృద్ధి కృషి ఒక దశను దాటిన తర్వాతి ఈ మార్పు ప్రవేశపెడితే క్లిష్ట పరిణామాలు ఏర్పడ్డమే గాక డబ్బు ఖర్చుకూడా ఎక్కువవుతుంది. పారిశ్రామికంగా విశేషాభ్యున్నతిని సాధించిన బ్రిటను, అమెరికాలు కొలతలు, తూనికల ఏక పద్ధతి క్రింద మెట్రిక్ పద్ధతిని ప్రవేశపెట్టకపోవడానికి ఇదే కారణం. భారతదేశంలో పరిశ్రమల అభివృద్ధికి కృషి యిప్పుడే ప్రారంభమైంది. మెట్రిక్ పద్ధతి యిప్పుడు అమలు జరపకపోతే ప్రస్తుతం వున్న పద్ధతి అనేక పెద్ద యిబ్బందులకు దారితీస్తుంది. ఎప్పటికైనా మెట్రికు పద్ధతి శరణ్యం. 'శుభస్య శీఘ్రం' అన్నారు పెద్దలు. ఆలస్యంచేస్తే అధిక వ్యయం తప్పదు.

ఈ మెట్రిక్ పద్ధతిని అమలు జరపడానికి యిప్పటికే 90 సంవత్సరాల కాలయాపనయింది. 1870 వ సంవత్సరంలోనే అప్పటి ఇండియా ప్రభుత్వం దీనిని అమలు జరపాలనుకున్నది. అందుకవసరమైన శాసనాన్ని సిద్ధంచేశారు. అయితే కొన్ని బ్రిటిష్ వాణిజ్య సంఘాలు దీనిని వ్యతిరేకించినందున అంతటితో ఆగిపోయింది.

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతే ఈ సమస్య మళ్ళీ పైకి తీయబడింది. వీటన్నింటినీ బట్టి మెట్రికుపద్ధతిని అమలుజరపడానికి ఇదే మంచి తరుణమని తేలింది.

మెట్రికు పద్ధతిని వున్నట్టుండి ఒక్కరోజున ప్రవేశపెట్టడం సాధ్యంకాదు. ఈ మార్పు మధ్యలో నిల్చిపోకుండాసాఫీగాజరగేటట్లు దశలవారీ కార్యక్రమం అవసరం. దైనందిన కార్యకలాపాల విషయంలో యీ మార్పును త్వరగా ప్రవేశపెట్టవచ్చును గాని, సాంకేతిక రంగంలో యిది సాఫీగా అమలు జరగడానికి 10 సంవత్సరాలు పడుతుంది. పూర్తి మార్పుల 10 సంవత్సరాలలోగా జరగాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

నాట్యమండలి వార్షికసభ

వడ్లకొండ, ఆగస్టు 20

20 వ తేదీన జడ్చర్ల తాలూకా వడ్లకొండ గ్రామ అభ్యుదయ నాట్యమండలి 2 వ వార్షిక మహాసభ శ్రీ జి. యాదగిరి అధ్యక్షతనజరుపబడినది.

నాట్యమండలికి జి. యాదగిరి అధ్యక్షులుగా సి. హెచ్. ప్రతాపరెడ్డి కార్యదర్శిగా 11 మంది సభ్యులతో కమిటీ ఎన్నుకొనబడింది.

అజ్ఞాత ప్రముఖుడు

(శివ పేజీ తరువాయి)

లలోకూడా పిల్లలే సహాయపడుతుండేవారు. వాళ్లకు "పచ్చపాడి;" "తెల్లపాడి" "మంతలో తెల్లపాడి", "ఎర్రపాడి" "చట్టిలో మెంతులు" — ఇలాటి మాటలుమాత్రమే తెలుసు. "సెక్యూరిటీ" వారణాలవల్ల లింగోజీ తన పిల్లలకు అంతకుమించి తెలియనిచ్చేవాడు కాడు.

సమాజంగా లోకోద్ధరణకోసం పాటుపడేవాడు కొంత త్యాగం చెయ్యకతప్పదు. అలాటి త్యాగం లింగోజీ చేశాడని చెప్పటానికి నాకు చాలా ఆనందంగా ఉంది. అతని కూతురికి ఒక కాలుపోయింది, రెండో కొడుక్కు ఒక చెయ్యి పోయింది. అతని కడగొట్టు పిల్లవాడు ఒకపారి కేరింతలుకొడుతూ ఎక్కడినుంచో పాకివచ్చి రత్నాలు చిమ్ముతున్న గుండ్రని బంతిలాటి వస్తువును పట్టుకున్నాడు. దూరాన నిలబడి ఆ బంతినే చూస్తున్న లింగోజీ ఏమి చెయ్యాలో తేల్చుకునే లోపుగా అది పెద్ద మోతతో పేలింది ... ఆ రోజు నుంచీ లింగోజీ భార్యకు మాటపడిపోయింది.

ఆ దెబ్బతో లింగోజీ "నల్లపాడి" జోలికీ, "తెల్లపాడి" జోలికీ పోవటం మానేస్తాడని అందరూ భ్రమపడ్డారు. లింగోజీ నిజమైన "హీరో!"

లింగోజీ చేసే అవ్వాయి చువ్వాలు ఎంత ఎత్తు పోయాయన్న విషయం మా ఇద్దరి మధ్యా చర్చ వచ్చింది.

"నీ ఉద్దేశం ఏమిటి, పంతులూ?" అని లింగోజీ అడిగాడు.

"ఒకఫర్లాంగుపోవూ?" అన్నాను, లింగోజీ ఆనందిస్తాడన్న నమ్మకంతో.

"ఒక్కఫర్—" లింగోజీ నోటి మాటరాలేదు. తరవాత అతను తెప్పరిల్లుతూ, "మైర్వు, పంతులూ, మైర్వు!" అన్నాడు.

"అలా కనిపించదే?" అన్నాను.

లింగోజీ విరగబడి నవ్వి "నీకు కనపడకుండా పోగానే అది ఆగిందవా?" అన్నాడు.

నేను వెంటనే నా తప్పు ఒప్పుకున్నాను.

"ఇదిగో, పంతులూ నీ కొక వింత చూపిస్తా. ఇవాళ్ రాత్రి నాతో షికారుబయటికి రా!" అన్నాడు.

ఆరాత్రి ఇద్దరమూ పడకల కాలవేసి పడ్డాం. లింగోజీ తన చేతిలో ఉన్న చిట్టి బిస్కి ఒక అవ్వాయి చువ్వా తీశాడు. దానికి రెండు తలలున్నాయి. రెండుతుద్యా ఫ్యూజ్ అమర్చి వున్నది. లింగోజీ కింది తలకు నిప్పంటించాడు. అవ్వాయి చువ్వా మెల్లిగా లేచి త్వరలోనే శేగం అందుకున్నది. చాలా ఎత్తున రెండో తల అంటుకోవటం చూశాను.

"దాన్ని విశాఖపట్నంలో వాళ్లు చూస్తారు ఏమనుకున్నారో! పాయె! ఇక మళ్ళీ అది కిందికిరాదు" అన్నాడు లింగోజీ చేతులు దులుపుకుంటూ.

"చంద్రుడి లోకి పోతుందా కాంపదీని?" అన్నాను. (అప్పటికి స్పుత్నిక్‌లు లేవు; వాటి గొడవా నాకు తెలీదు.)

లింగోజీ చప్పరించి, "ఎబ్బే, అంత పోస్తు లేదులే. గాలి పారదాటి ఆకాశంలో కొట్టుకొచ్చాడు తూ ఉంటుంది," అన్నాడు అది భూమి చుట్టూ తిరుగుతుందని లింగోజీకి ఒక వేళ తెలియకపోవటమా.

స్పుత్నిక్‌లు వచ్చాక నేనులింగోజీని కలుసుకున్నాను.

"వదవ స్పుత్నిక్‌లు! మనం ఏనాడో స్పుత్నిక్ వేశాంగదా, పంతులూ! ఇదుగో చంద్రుడి చేతి వద్దే అవ్వాయి చువ్వా!" అంటూ లింగోజీ నాకు ఏడుతలల అవ్వాయి చువ్వా చూపించాడు. తలల బరువుకు అది తల్లకిందులు కాకుండా చువ్వ అడుగు భాగంలో తానుపెట్టిన బరువు చూపాడు. బరువు ఎత్తటంకోసం తాను కిందతలను అన్నిటికన్న లావుగా చేసిన విషయం గమనించమన్నాడు. మొదటితలమీద మొత్తం అవ్వాయి చువ్వా త్రాగుదండంలాగా నిలబడుతుందని నాకు చూపాడు.

ఆ రాత్రే కాలవ కట్టున దాన్ని వదిలాం మూడుతలల వెలగటం నేను చూశాను. మిగిలినవి వెలగలేదనుకుంటాడు పాత్యంలేదు.

ఏమాటకామాటే చెప్పాలి "తక్షకుడు" (ఆఏడు తలల అవ్వాయి చువ్వాకు లింగోజీ పెట్టిన పేరు) చంద్రమండలాన్ని చేరిందని నేను చెప్పటంలేదు. అది ఏ బాలిలోనో సముద్రంలోనో, కొండమీదనో పడలేదనిగాని, అది భూమి చుట్టూ స్పుత్నిక్‌లాగా తిరుగుతున్నదనిగాని నేను అనబోవటంలేదు. కాని చంద్రమండలంకేసి ఒకరాకెట్ — మళ్ళీ మూడ్లాడితే మల్టీస్టేజ్ రాకెట్ — పంపిన మొదటివుసిక లింగోజీ. ఆ సంగతి అమెరికన్లూ తడితడలాడ గమనించటం ఎంతైనా అవసరం.

రైతుసంఘ పాఠశాలకు సన్నాహాలు

హుజూరాబాదనగరం, ఆగస్టు 27

సెప్టెంబరు 10 నుండి 20 వ తేదీ వరకు నల్లగొండజిల్లా హుజూరాబాదనగరం తాలూకా తమ్మర గ్రామంలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ విద్యాలయానికి సన్నాహాలు జరుగుచున్నవి ఆహ్వాన సంఘం యేర్పడి తన కార్యక్రమాన్ని సాగించుతోంది. మొత్తం 12 బందల ఖర్చుఅవుతుందని అంచనావేయబడింది ఇప్పటికి 6 గ్రామాలలో 350 రూపాయలు చాందాలు వచ్చాయి. వసూళ్ళు సాగుతున్నాయి.

ఈ కార్యక్రమంలో తాలూకా రైతు సాయకులు శ్రీ బండి లక్ష్మీనారాయణ, డి. నారాయణరావు, కమతం రాఘవయ్యగారలు పాల్గొన్నారు.

రాషన్ ప్రొడక్షన్స్ 'జ్వాలా' హిందీ చిత్రంలో సునీల్‌దత్, చుచుబాల

మెట్రిక్ పద్ధతి

అంటే ఏమిటి?



పొడవు కొలవడంలో మూలప్రమాణం మీటరు కనుక ఈ పద్ధతిని మెట్రిక్ పద్ధతి అన్నారు. ఇతర దశాంశ పద్ధతులలో లాగానే, దీనిలో కూడా మూలసంఖ్య పది. పొడవును గాని, బరువును గాని, పరిమాణాన్ని గాని చూసేటప్పుడు గుణించవలసి వచ్చినా, భాగించవలసి వచ్చినా ఈ సంఖ్యనే (పది) ఉపయోగించాలి.

ఈ మెట్రిక్ పద్ధతిలో మూల ప్రమాణానికి గుణిజం చూసేటప్పుడు డెకా (10 రెట్లు), హెక్టో (10 × 10 = 100 రెట్లు), కిలో (10×10×10 = 1,000 రెట్లు) అనే మాటలు 'మీటరు'కు ముందు జేర్చి చెప్పాలి. మూల ప్రమాణంకంటె చిన్న లెక్కలు చెప్పాలంటె, డెసి (1/10), సెంటి (1/100), మిల్లి (1/1,000) అనే మాటలు ముందు జేర్చాలి.

మెట్రిక్ పద్ధతి తూనికలు, కొలతలు 1958 అక్టోబరునుండి ప్రవేశపెడతారు

మెట్రిక్ కొలతలు తెలుసుకోండి

పొడవు కొలవడానికి మూలప్రమాణం
మీటరు
= సుమారు 40 అం.
1 కిలోమీటరు = 5 ఫర్లాంగులు

చిన్న ప్రమాణాలు
10 మిల్లిమీటర్లు = 1 సెంటిమీటరు
10 సెంటిమీటర్లు = 1 డెసిమీటరు
10 డెసిమీటర్లు = 1 మీటరు

పెద్ద ప్రమాణాలు
10 మీటర్లు = 1 డెకామీటరు
10 డెకామీటర్లు = 1 హెక్టోమీటరు
10 హెక్టోమీటర్లు = 1 కిలోమీటరు

DA 59/100

2

భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడినది